RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 259 | ఆదివారం
సెప్టెంబర్ 14, 2025 | పేజీలు : 4
వెల : రూ.3-00



రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు

2లో..




# టఫ్ ఫైట్

- 3 పార్టీలకు ప్రతిష్టాత్మకమే
-జూబ్లీహిల్స్ గెలుపు పై ఎవరికి వారే ధీమా
- గెలుపు కోసం మూడు పార్టీల ప్రణాళికలు
- బైపోల్ లో ఎవరు నెగ్గుతారో చూడాలి మరి..

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ బై పోల్ మూడు పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉండబోతున్నదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్ నెలలో మృతి చెందిన నేపథ్యంలో ఈ ఉప ఎన్నిక అనివార్యం అయింది.

హస్తం పార్టీ లీడర్లు ఫహీం ఖురేషీ, నవీన్‌కుమార్ యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌లు టికెట్ కోసం ఆసక్తి ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ నుంచి వచ్చాక అభ్యర్థి విషయమై చర్చలు జరుపుతారని తెలుస్తోంది.

**- గులాబీ లీడర్ల ఫోకస్**

గులాబీ పార్టీకి సిట్టింగ్ సీటు అయిన ఈ చోట గెలుపు దిశగా తప్పనిసరిగా తాము వెళ్తామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ స్థానంపై ఫుల్ ఫోకస్ పెట్టినట్టు సమాచారం.

**- వ్యూహాత్మక అడుగులు**

హైదరాబాద్ నగర ప్రాం తాల్లో తమ బలాన్ని ప్రదర్శించేందుకు ఇది మంచి అవకాశంగా కాషాయం పార్టీ భావిస్తూ, పార్టీ నేతలు వ్యూహాత్మకంగా అభ్యర్థి ఎంపికపై దృష్టి సారిస్తున్నారు. ముస్లిం ఓట్లు, మధ్యతరగతి వర్గాల మద్దతు వంటి అంశాలపై దృష్టి సారిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. మొత్తానికి ఈ ఉపఎన్నిక హైదరాబాద్ నగర రాజకీయ దృశ్యాన్ని కొత్తగా మలుపు తిప్పే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..



## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

రాష్ట్రంలోని పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని రంగురంగుల బ్రోచర్లలో వీడియోలో చూపెట్టారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని క్షేత్రస్థాయిలో చేసి చూపెడుతుందని ఈ సందర్భంగా మంత్రి సురేఖ తెలిపారు. ప్రతిపక్షాలు వాళ్ల రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ల కళ్ళకు కనిపించడం లేదని అన్నారు.ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలియజేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్యలు ఉన్న ప్రజలు నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టం చేశారు.

# తూర్పు అభివృద్దే ధ్యేయం : రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

- రూ.3 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**






వరంగల్ తూర్పు నియోజకవర్గం సమగ్ర అభివృద్దే ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు డివిజన్లలో రూ.3 కోట్ల తో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ముందుగా వరంగల్ తూర్పు లోని జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 21వ డివిజన్ ఎల్ బి నగర్ లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైన్స్ పనులకు, కాశిబుగ్గలో రూ.150 లక్షలతో నిర్మించే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి, రూ.50 లక్షలతో నిర్మించే సిసి రోడ్ పనులకు, 26వ డివిజన్ గిర్మాజీపేట లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లు, డ్రైన్స్ పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్లు మహ్మద్ ఫురాన్, ఓని స్వర్ణలత భాస్కర్, బాల్నే సురేష్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, బల్దియా ఈఈ సంతోష్ బాబు, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ భాస్కర్‌ను మించిపోయిన స్కామ్

**వేద న్యూస్ డెస్క్:**



ప్రజల్లో ప్రభుత్వ బ్యాంకులపై నమ్మకాన్ని వమ్ము చేసే ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో ఎస్‌బీఐ గోల్డ్ లోన్ గోల్‌మాల్ ఘటన మరువక ముందే నిర్మల్ జిల్లాలోని ఎస్‌బీఐలో మరో గోల్డ్ లోన్ గోల్ మాల్ వ్యవహారం బట్టబయలైంది. సేమ్ టూ సేమ్ ఇక్కడ కూడా ఆడిట్‌లోనే అక్రమాల భాగోతం బయటపడింది. నిర్మల్ లోనూ ఇంటి దొంగే బ్యాంకుకు కన్నం వేసి 20 లక్షల

మిగతా 3వ పేజీలో..

# కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసింది

- హరీష్ రావు, కేటీఆర్‌లకు బీజేపీలో చేరినట్లు నోటీసులు పంపిస్తాం

**వేద న్యూస్ డెస్క్:**



మాజీ మంత్రి కేటీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు, కేటీఆర్‌లు ప్రధాని మోదీని కలిశారని వ్యాఖ్యనించారు. వాళ్ళు బీజేపీలో చేరినట్లు వాళ్లకు కూడా తాము నోటీసులు పంపిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు కలుస్తారని తెలిపారు. కేటీఆర్ స్థాయిని మించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసింది గాంధీ కుటుంబమని చెప్పారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఇవాళ(శనివారం) మీడియాతో మాట్లాడారు.. కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసిందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావులు పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి చూశారని కవిత చెప్పారని గుర్తు చేశారు. మానసికంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అయిందని స్పష్టం చేశారు. సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవాలని మోదీ కాళ్ళు మొక్కి బయటపడాలని చూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడుతారని ప్రశ్నించారు. కేటీఆర్

మిగతా 2వ పేజీలో..

# ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇస్తాం

- ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది
- ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు సమావేశం

**వేద న్యూస్ డెస్క్:**



గంజాయి, డ్రగ్స్, నాటుసారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీమ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎక్సైజ్‌శాఖ పట్టుకున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను పట్టుకున్నప్పుడు వాటిని

మిగతా 3వ పేజీలో..

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**వేద న్యూస్,గంగాధర :**



గంగాధర మండల కేంద్రానికి చెందిన యువకుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు, స్థానికులు కలవరానికి గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంమండల కేంద్రానికి చెందిన తాళ్ల కార్తీక్ (19) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. తరచూ మద్యపానం చేసి కుటుంబ సభ్యులతో వాగ్వివాదాలు, గొడవలు చేసేవాడు. గతంలో కూడా ఒకసారి డిష్ వైర్‌తో ఆత్మహత్యాయత్నం చేసినప్పటికీ కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. శుక్రవారం కార్తీక్ పుట్టినరోజు కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి వేడుక జరుపుకున్నాడు. అనంతరం అతిగా మద్యం సేవించి మళ్లీ కుటుంబ సభ్యులతో గొడవపడ్డాడు. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. రాత్రి కుటుంబ సభ్యులంతా పడుకొని, శనివారం ఉదయం లేచి చూసినప్పుడు కార్తీక్ ఇంట్లోని గదిలో మృతిచెందినట్లు గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న గంగాధర పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. దర్యాప్తులో భాగంగా చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, గంగాధర పోలీసులు, కరీంనగర్ ప్రభుత్వాసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ రావు, వైద్య బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు

**వేద న్యూస్, మెట్ పల్లి :**




భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలకు భూస్వాములకు నిజాం నవాబ్ నిరంకుశపాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం నడిపింది.కమ్యూనిస్టులే ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు చేశారని నిజాం పాలన దొరల జమిందార్ల దోపిడీ నుండి 3000 గ్రామాలు చేసి గ్రామ రాజ్యాలుగా ఏర్పడి 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచబడిందని అన్నారు. ఇంతటి చరిత్ర కలిగిన పోరాటాన్ని మతం రంగు పులుముతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అణభేరి ప్రభాకర్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి , మ గ్ మ్.మోహినుద్దీణ్ ఘనంగా నివాళులర్పించారు మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు.

# కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్మారక స్థూపానికి ఘన నివాళులు

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలి పల్లి గ్రామంలోని కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్మారక స్థూపానికి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ, ముస్లిం మధ్య జరిగింది కాదని నిజాం సైనిక తొత్తులైనపెత్తందారులకు తెలంగాణ ప్రజలకు మధ్య జరిగిన పోరాటమని అన్నారు. అదేవిధంగా నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిర్మాణంలో ఒక్కరైన బద్దంఎల్లారెడ్డి ప్రజల్ని ఎంతో చైతన్యం చేసి ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారని ఈ ప్రాంత ప్రజలను కాకుండా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లో ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సుమారు నాలుగువేల మంది అమరులయ్యారని లక్షలాది ఎకరాల భూ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. నేటి యువత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవాలను తెలుసుకోవాలని కొందరు మతోన్మాదులు చెప్తున్నట్టుగా పటేల్ సైన్యం నిజాంపై పోరాడడానికి రాలేదని ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలను మాత్రమే అణచివేసిందని దాన్ని కొందరు హైదరాబాద్ సంస్థానం ముస్లిం రాజు చేతిలో ఉండడం వల్ల రజాకర్ మరియు పెత్తందారులు జరిపిన దాడుల్లో ప్రజలు విసిగి వేసారి నాడు ఎర్ర జెండా చేతిని పట్టుకొని తిరుగుబాటుచేశారని ఆ తిరుగుబాటు దేశవ్యాప్తం కాకుండా కట్టడి చేయాలని ఉద్దేశంతో నాటి పటేల్ సైన్యం వచ్చింది తప్ప ప్రజలను రజాకార్ల పెత్తందారుల ఆగడాలను ఆపడం కోసం రాలేదని అసలు వారు ప్రజలను పట్టించుకోలేదని ప్రజా ఉద్యమాన్ని అంచడానికి నాటి పటేల్ పోలీస్ యాక్షన్ పనిచేసిందని అన్నారు. ఏప్పటికైనా తెలంగాణ ప్రజలు సాయుధ పోరాట త్యాగాలను మర్చిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, జవ్వాజి విమల జిల్లా కమిటీ సభ్యులు గన్నేర%శీ% నర్సయ్య, సూరం పద్మ, ముక్తి కాంతా అశోక్, గురుజాల శ్రీధర్ , సావణ పెల్లి రాములు ,గరిగే రవి, బిక్షపతి, సామ నరసింహ రెడ్డి, అశోక్, సావణ పెల్లి ప్రభాకర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో నూతన భవనాలను ప్రారంభం



**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ సంక్షేమమే లక్ష్యంగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 6 కోట్ల 65 లక్షల వ్యయంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు నూతన భవనాలను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నూతన భవనాలను నిర్మించడంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళ సిబ్బంది విధిని ర్వహణలో ఉన్న సమయంలో పిల్లల సంరక్షణ కొరకు అన్ని సదుపాయాలతో కలిగిన శిశు విహార్ ఏర్పాటు చేయడం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం,ఐ.జి.పి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యం.రమేష్, డి.ఐ.జి జోన్-6,మల్టీ జోన్ 2 ఇంచార్జ్ తఫ్సిర్ ఇక్బాల్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ ,ఏఎస్పీ మౌనిక,అడిషనల్ ఎస్పి రమేష్,డీఎస్పీలు సీఐలు ఆర్.ఐలు ఎస్.ఐలు ఆర్.ఎస్.ఐలు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

**వేద న్యూస్, హన్మకొండ:**

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ అమలు చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలో నిర్వహించిన మహా ర్యాలీ జండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా సాగింది. హనుమకొండ జవహర్ కాలనీలోని మెపా రాష్ట్ర కార్యాలయం నుంచి కాకతీయ యూనివర్సిటీ క్రాస్.. నయీమ్ నగర్.. పబ్లిక్ గార్డెన్, హనుమకొండ చౌరస్తా మీదుగా గుడిబండల్ వరకు నిర్వహించిన మహా ర్యాలీ అనంతరం మేపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్ అధ్యక్షతన, ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్ నిర్వహణ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పోరాడితే పోయేదేమీ లేదు అనే నినాదంతో ముదిరాజ్ హక్కులను సాధించుకునే వరకు పోరాడుతామని అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెపా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే తొలి జెండా గద్దె మరియు జండా ఆవిష్కరణ కార్యక్రమం హన్మకొండలోని గుడిబండల్ లో నిర్వహిం చడం అభినందనీయమని అన్నారు. అనం తరం మెపా గౌరవ సలహాదారు పులి ప్రభాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముది రాజ్ జాతిలో వెనుకబడిన వారికి ప్రోత్సాహం అందించడమే మెపా లక్ష్యం అని అన్నారు. మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.. ముదిరాజ్ జాతి లోని ప్రతి కుటుంబంలో ఒక విద్యావం తుడు ఉండాలని అన్నారు. చదువుకోవడం ద్వారానే ఆర్థికంగా ఎదగ గలమని అన్నారు. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మహార్యాలీ, జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన ముదిరాజ్ బిడ్డలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమష్టి సహకారంతోనే కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు.



ఈ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక సభ్యులు బోనాల రమేష్,రాష్ట్ర గౌరవ సలహా దారులు పులి ప్రభాకర్,ఉపాధ్యక్షులు పొన్నం రాజు,రాష్ట్ర కార్యదర్శులు నీరటి రాజు ముదిరాజ్, కూతురు రాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్, ఉపాధ్యక్షులు గోనెల విజేందర్, వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి పెండ్యాల కృష్ణ,హనుమకొండ జిల్లా యువజన అధ్యక్షులు గోనెల సాగర్, ఉపాధ్యక్షులు గోనెల దేవేందర్,పులి మహేష్ , మట్టపల్లి సాంబయ్య,బైరీ సోమన్న, పోలుదాసరి రాము,పులి మధుసూదన్,బోడ రంజిత్, గోనెల సూరన్న,శివ,కిరణ్ కుమార్, దయాకర్, వీరేష్,రవి,నరేష్, కుక్కల రాజు, సందీప్, రాజు,బాలబోయిన శ్రీనివాస్,సది ,నర్ర దయాకర్,నర్ర ప్రకాష్, ఇప్ప చుక్కయ్య,గోనెల శివ రాజు, గందేపల్లీ రాజేష్, మునిగల సదానందం,గౌనెల వీరా ప్రసాద్, పెద్దమ్మల్ల రాకేష్, అల్లాడి శ్రీకాంత్, అంబటి పరమేష్,గోనెల రాజు, చెమ్మలా రాజేష్, కాటబోయిన సాహిత్, కాటబోయిన రోహిత్, తెట్టే రాజు, అంబటి కుమారస్వామి, పులి లక్ష్మి నారాయణ,గందేపల్లీ రవి, కాటబోయిన శ్రీనివాస్, కాటబోయిన రాజు, కాటబోయిన సునీత, కాటబోయిన అనురాధ ముదిరాజ్ లతో పాటు గుడిబండల్,ఏనుగుల గడ్డ ముదిరాజ్ పెద్దలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు



**వేద న్యూస్, శాయంపేట :**

ప్రభుత్వా నిషేధిత గుడాంబాని పోలీసులు పట్టుకున్నారు. శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం తన సిబ్బందితో శాయంపేట మండలంలోని పెద్దకోడేపాక గ్రామం నందు పెట్రోలింగ్ చేస్తుండగా పాలకుర్తి సారయ్య గ్రామం పెద్దకోడేపాక ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నాడానే నమ్మదగిన సమాచారం రాగా వెంటనే ఆచటికి వెళ్లి చూడగా వారింట్లో గుడుంబా అమ్ముతూ కనిపించగా వెంటనే పోలీసులు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి ఇరవై లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిని అదుపులోకి కేసు నమోదు చేసినట్లు ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు తెలిపారు . ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసింది

,హరీష్ రావు మోదీ దగ్గర మొకరిల్లడానికి, మళ్ళీ మోదీని కలువాలని చూసేది వాస్తవం కాదా..? అని నిలదీశారు. కేసీఆర్ పది ఏండ్లు పాలించి వందేండ్లకు సరిపడా దోచుకున్నారని విమర్శించారు.

ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. స్పీకర్, ఎమ్మెల్యేల మధ్య నడుస్తున్న వ్యవహారమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు చెప్పిన దాన్ని స్పీకర్ ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ వాది సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తే సిగ్గు లేకుండా బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశం ప్రధాని మోదీ, రాహుల్ గాంధీగా విడిపోయిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తును, రాజ్యాంగాన్ని కాపాడాలని తపన పడుతున్నారని పేర్కొన్నారు. మోదీ ఓట్ చోరీ చేసి మూడో సారి అధికారంలోకి ఎలా వచ్చారో.. ఆధారాలతో సహా రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు. ఓట్ చోరీ చేసి మోదీ దొరికిపోయారని ఆరోపించారు. సీబీఐ, ఈడీల మీద నమ్మకం లేదని రాహుల్ గాంధీ చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీతో తాను కూడా ఏకీభవిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అందుకే కేటీఆర్ లాంటి వాళ్ళతో మోదీ మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పజెప్పితే 48 గంటల్లో తెలుస్తామన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసి, రాజ్యాంగం మార్చి మనువాద రాజాకీయం చేయాలనుకున్న బీజేపీతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని విమర్శించారు.





# నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా..

– సామాజికవేత్త సబ్బని వెంకట్



**వేద న్యూస్, హుజురాబాద్:**

హుజరాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ హాస్టళ్లను సామాజికవేత్త సబ్బని వెంకట్ శనివారం పరిశీలించారు. హాస్టల్లో ఉంటున్న విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి సమస్యలను సబ్బని వెంకట్ కు తెలియజేశారు. విద్యార్థుల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని వెంకట్ హామీ ఇచ్చారు. విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ ను, ఫ్యాకల్టీ టీచర్లను ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

యూనివర్సిటీ లా కళాశాలలోని పలు సమస్యలను పరిష్కరిస్తామని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం తెలిపారు. విశ్వవిద్యా లయ పరిపాలన భవనం ఎదుట ధర్నా చేస్తున్న లా విద్యార్థులతో వారి సమస్యలు విన్న వెంటనే వారినుండి వినతి పత్రం స్వీకరించి మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ అందుబాటులో లేనందున విసి రాగానే సంబంధిత అధికారులతో, విద్యార్థులతో మాట్లాడుతామని వివరించారు. రిజిస్ట్రార్ వెంట పరీక్షల నియంత్రణ అధికారి అధికారి ఆచార్య కట్ల రాజేందర్, వర్సిటీ లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుదర్శన్, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, లా కాలేజ్ హాస్టల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# సంప్రదాయాలను కాపాడే సంస్థ శిశుమందిర్

## – విద్యతో పాటు..: పూర్వ విద్యార్థి అరుణ్ కుమార్

**వేద న్యూస్, జమ్మికుంట:**

22 సంవత్సరాల క్రితం సరస్వతి శిశు మందిర్ లో 10వ తరగతి పూర్తి చేసుకొని వ్యాపారంలో, ఉద్యోగంలో, విదేశాల్లో స్థిరపడ్డామంటే అందుకు తమ గురువులు చెప్పిన విద్య తమకు ఆదర్శమని, అలాంటి విద్యాసంస్థను తాము ఎప్పటికీ మర్చిపోమని పూర్వ విద్యార్థి గర్రెపల్లి అరుణ్ కుమార్ అన్నారు. సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది. ఆచార్యులు అందరూ తమ విద్యార్థులను చూడగానే ఆనందభాష్పాలతో మంచి అనుభూతిని చూపించారని శ్రీ విద్యారణవాస విద్యాలయ సమితి అధ్యక్షుడు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ గందె శ్రీనివాస్ రాధిక,విద్యాపీఠం జిల్లా కార్యదర్శి టి.రాజమౌళి, సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్ , ప్రబంధ కారిని అధ్యక్షుడు, కార్యదర్శులు శీలం శ్రీనివాస్ ,దాసరి రవీందర్, శ్రీ విద్యారణవాస ప్రబంధకారిణి అధ్యక్ష కార్యదర్శులు ముక్క జితేందర్ గుప్తా, ఆకుల రాజయ్య, బచ్చు శివకుమార్, డింగిరి రవికుమార్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్యులు పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇస్తాం

పగులగొట్టకుండా, వినియోగి ంచుకో వడానికి ఉన్న అవకా శాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.

# ఎమ్మెల్సీ బల్మూరికి వినతి


## – 'సింథటిక్ వాకర్ ట్రాక్' నిర్మాణానికి.. – ఫండ్స్ ఇవ్వాలని కోరిన వెంకన్న

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో వాకర్స్ సౌకర్యార్థం 'సింథటిక్ వాకర్ ట్రాక్' నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బల్మూరి వెంకట్‌కు వినతి పత్రం సమర్పించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానం నడవడానికి అనువుగా లేనందున వాకర్స్ చాల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ మైదానంలో జమ్మికుంట పట్టణంలోని 30 వార్డుల నుండి, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ప్రతి రోజు ఉదయం– సాయంత్రం అన్ని వర్గాల ప్రజలు, యువతి, యువకులు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, పదవి విరమణ పొందినవారు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు నడుస్తున్నారని వివరించారు. ఇదే కాక ఈ మైదానంలో పోలీస్, మిలిటరీ ఉద్యోగ అవకశాల కొరకు ఈ మైదానంలో శిక్షణ పొందుతారని వెల్లడించారు. ఈ మైదానం సుమారుగా 800 మీటర్లు ఉంటుందని తెలిపారు. ఈ మైదానంలో నడవడానికి అన్ని వర్గాలు ప్రజలకు అనువుగా ఉండటానికి, ట్రాక్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించగలరని విన్నవించారు.



# లక్ష్మీ భాస్కర్‌ను మించిపోయిన స్కామ్



రూపాయలకు పైగా స్కామ్‌కు పాల్పడ్డాడు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మరో బ్యాంకు మోసం బట్టబయలైంది. మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎస్‌బీఐ బ్యాంకు గోల్‌మాల్ ఘటన మరువక ముందే నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో నకిలీ బంగారం గోల్‌మాల్ భాగోతం బయటపడింది. బ్యాంకు అప్రైజర్ గా పని చేస్తున్న ప్రశాంత్ చేతివాటం ప్రదర్శించి 41 ఖాతా దారుల పేరిట స్నేహితులతో నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టించాడు. దాదాపు 20 లక్షల రూపాయలు మాయం చేసినట్టు తేలింది. చెన్నూర్ ఎస్‌బీఐ బ్యాంక్ తరహాలోనే ఇక్కడ కూడా ఆడిట్ సమయంలోనే ఈ యవ్వారం బట్టబయలైంది. ఆడిట్ లో 900 గ్రాముల బంగారం నకిలీదిగా తేలింది. అధికారులు తమదైన స్టైల్ లో విచారణ జరపగా, బ్యాంకు అప్రైజర్ గా పని చేస్తున్న ప్రశాంత్ తానే ఈ మోసం చేశానని ఒప్పుకున్నాడు. నాణ్యతలేని 900 గ్రాముల బంగారాన్ని తన స్నేహితుల పేరిట తాకట్టు పెట్టించి రుణాలు పొందినట్టుగా ఒప్పుకున్నాడు. రుణం తీసుకునే డబ్బును సొంత ఖర్చులకు వాడుకున్నట్టు తేలింది. బ్యాంకు సిబ్బంది ఈ విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించినా ఆ నోట ఈ నోట నిర్మల్ ఎస్‌బీఐ వ్యవహారం బయటకు పొక్కింది. దీంతో పరువు కాపాడుకునేందుకు రాత్రికి రాత్రి 20 లక్షల రూపాయలు తీసుకొచ్చి బ్యాంకు కట్టినట్టు సమాచారం. వడ్డీ డబ్బులు త్వరలోనే చెల్లిస్తానని బ్యాంకు అధికారులకు తెలిపినట్టు తెలుస్తోంది. అయితే ఈ స్కామ్‌కు బ్యాంకు మేనేజర్, అకౌంటెంట్ సహకరించినట్టుగా అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. మరోవైపు ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలుస్తోంది.

# యూరియా దొరకడం లేదని పురుగుల మందు తాగిన రైతు

**వేద న్యూస్ డెస్క్:**




యూరియా బస్తాలు దొరక్క పంట నష్టపోతున్నామనే మనస్తాపంతో ఓ రైతు ఆత్మహత్యకు యత్నించారు. తన పొలంలోనే పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కొత్తగూడ మండలం బుర్కగుంపునకు చెందిన మల్యాల నరసయ్య తనకు ఉన్న కొంత భూమిలో వ్యవసాయం చేస్తున్నాడు. అయితే యూరియా బస్తాల కోసం గత నెల రోజులుగా చెప్పులరిగేలా తిరుగుతున్నాడు. కానీ ఒక్క బస్తా కూడా యూరియా దొరకడం లేదు. దీంతో కళ్ల ముందే పంట ఆగమవుతుంటే నరసయ్య తట్టుకోలేకపోయాడు. తీవ్ర మనస్తాపంతో శనివారం నాడు తన పొలంలోనే పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఇది గమనించిన స్థానికులు.. నరసయ్యనను వెంటనే కొత్తగూడ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి తరలించారు. రైతు ఆత్మహత్యకు యత్నించాడనే సమాచారం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వెంటనే అధికారులకు కాల్ చేసి మాట్లాడారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రైతు నరసయ్యకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నా స్థానిక ఎమ్మెల్యేలుగానీ.. మంత్రులు గానీ, ప్రభుత్వం గానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. అసమర్థ ప్రభుత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని వాపోయారు. యూరియా దొరక్క పంట నష్టపోయిన రైతులు ఎవరూ అధైర్యపడొద్దని.. పంటల కంటే ప్రాణాలు ముఖ్యమని చెప్పారు. రైతులందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు.

# డెంటల్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం

**వేద న్యూస్ డెస్క్:**

సిద్దిపేటకు మంజూరైన బీడీఎస్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాలేజీని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని వైశ్య భవన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఒక సమాజ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, దానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. తాము సిద్దిపేటను ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులపై అత్యంత ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందని తెలిపారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వ్యసనాల బారిన పడుతోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది కేవలం ఉద్యోగాలు, ర్యాంకుల కోసమే కాకుండా, ఒక ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తా యని, గెలుపు ఓటములను తట్టుకునే స్ఫూర్తిని అవి అంది స్తాయని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా రంగంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. గురుపూజోత్సవం రోజున ప్రభుత్వం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సత్కరించి వారి సేవలను గుర్తించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# బుమ్రా బౌలింగ్‌లో ఆయూబ్ 6 సిక్స్‌లు కొడతాడన్న పాక్ మాజీలు

వేద న్యూస్ డెస్క్:

మరో రెండు రోజుల్లో దాయాదుల పోరు జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ మాజీ ఆటగాళ్లు.. నోటికి పని చెప్పారు. తమ ఆటగాళ్లు సత్తాచాటతారని.. భారత్‌ను ఓడిస్తారని జోస్యం చెబుతున్నారు. ఇక ఆ దేశ మాజీ క్రికెటర్ తన్వీర్ అహ్మద్ మరో అడుగు ముందుకేశాడు. పాక్ జట్టులోని 23 ఏళ్ల ప్లేయర్.. బుమ్రా బౌలింగ్‌లో ఆరు బంతుల్లో ఆరు సిక్స్‌లు కొడతానని గొప్పలు చెప్పుకున్నాడు. 'ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పాకిస్థాన్ యువ ఓపెనర్ సయీమ్ ఆయూబ్ ఆరు బంతుల్లో ఆరు సిక్స్‌లు కొడతాడు' అని తన్వీర్ అహ్మద్ సంచలన కామెంట్స్ చేశాడు. అయితే ఈ కామెంట్స్ విన్న నెటిజన్లు.. తన్వీర్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. మ్యాచ్ ప్రారంభానికి ముందే కలలు కనండి.. ఎందుకంటే మ్యాచ్ ప్రారంభమయ్యాక అవి నిజం కావని తెలిసిపోతుంది కదా.. అని ఫన్నీ కామెంట్లు చేస్తున్నారు. కాగా తన్వీర్ అహ్మద్.. పొడిగిన సయీమ్ ఆయుబ్ వయసు కేవలం 23 ఏళ్లే. రెండేళ్ల క్రితం పాకిస్థాన్ తరపున డెబ్యూ చేసిన ఈ ప్లేయర్.. తన కెరీర్‌లో ఇప్పటివరకు 42 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 136 స్ట్రైక్ రేట్‌తో 816 రన్స్ స్కోరు చేశాడు. ఇందులో నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే తన్వీర్ అహ్మద్ పొగిడిన సయీమ్ ఆయుబ్.. ఒమన్‌తో మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. బుమ్రా బౌలింగ్‌లు సిక్స్‌లు కొట్టడం ఏమో గానీ.. ఒమన్‌తో మ్యాచ్‌లో తొలి బంతికే ఔట్ అయ్యాడు. ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. దీంతో తన్వీర్‌పై ట్రోల్స్ మరింత



పెరిగాయి. ఇతడేనా బుమ్రా బౌలింగ్‌లో సిక్స్‌లు కొట్టేది అనే ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. ఈ ఓపెనింగ్ బ్యాటర్.. బుమ్రా బౌలింగ్‌లో కనీసం క్రీజులో అయినా నిలబడతాడా? అని ప్రశ్నిస్తున్నారు. నోటికి వచ్చినట్లు కామెంట్లు చేసి.. పరువు పోగొట్టుకోవద్దని హితభోద చేస్తున్నారు. భారత్, పాక్ మ్యాచ్ సెప్టెంబర్ 14న జరగనుంది.

# పాకిస్తాన్‌కు 'అభిషేక్ శర్మ' భయం:

వేద న్యూస్ డెస్క్:

క్రికెట్ ప్రపంచంలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఒక యుద్ధంలా భావిస్తారు అభిమానులు. అటువంటి ఉత్కంఠభరిత మ్యాచ్ కోసం ఈ రెండు దేశాల అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఆసియా కప్ 2025లో భాగంగా సెప్టెంబర్ 14న ఈ చిరకాల ప్రత్యర్థులు తలపడనున్నారు. ఈ కీలక మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్‌లో భారత జట్టు దూకుడైన ఆటతీరుపై తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రత్యేకించి యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ తీరు ఇప్పుడు పాక్ క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. యూఏఈతో జరిగిన ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో భారత జట్టు కేవలం 27 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించి అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే, ఈ విజయం కంటే ఎక్కువగా అభిషేక్ శర్మ దూకుడు చర్చకు దారితీసింది. ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్ అయిన అభిషేక్.. తొలి బంతినే సిక్సర్‌గా మలిచి తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. 16 బంతుల్లో 30 పరుగులు చేసినప్పటికీ, అతని ప్రతి షాట్ పాక్ బౌలర్లకు ఒక హెచ్చరికలా కనిపించింది. పాకిస్థాన్‌లోని పలు టీవీ షోలలో మాజీ క్రికెటర్లు అభిషేక్ శర్మ బ్యాటింగ్ గురించి చర్చించుకోవడం, భారత జట్టు దూకుడును చూసి ఆందోళన చెందడం ఆశ్చర్యపరిచింది. ఒక పాకిస్థాన్ టీవీ షోలో యాంకర్.. "టీమిండియా అంటే భయపడుతున్నారా?" అని ప్రశ్నించేంతగా అక్కడ భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరో షోలో పాక్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ మాట్లాడుతూ.. అభిషేక్ శర్మ దూకుడుకు కారణాన్ని విశ్లేషించారు. ఒక ఆటగాడికి పూర్తి స్వేచ్ఛ ఇస్తేనే అతనిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, అందుకే భారత జట్టు యువ ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శనను రాబట్టగలుగుతుందని మాలిక్ వివరించారు. రెండు మ్యాచ్‌లు విఫలమైతే మూడో మ్యాచ్‌లో ఉంటాడో లేదో తెలియని పరిస్థితిలో ఆటగాడు ఎప్పుడూ అత్యుత్తమంగా ఆడలేడని మాలిక్ తమ దేశ జట్టును పరోక్షంగా విమర్శించారు. భారత్‌లో ఆటగాళ్లకు వారి స్థానం గురించి భయం ఉండదని, అందుకే వారు స్వేచ్ఛగా, దూకుడుగా ఆడగలుగుతున్నారని మాలిక్ పేర్కొన్నారు. పాకిస్థాన్లో ప్రతిభ ఉన్నా, ఆటగాళ్లు తమ స్థానం గురించి ఆలోచించడం వల్ల ఒత్తిడికి గురవుతారని, ఇది వారి ఆటతీరుపై ప్రభావం చూపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ జట్టు వ్యవస్థలో చాలా మార్పులు రావాలని, యువకులకు ప్రోత్సాహం, ఆత్మవిశ్వాసం కల్పించాలని షోయబ్ మాలిక్ గట్టిగా నొక్కి చెప్పారు.

# పాక్ మ్యాచ్‌పై క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ

వేద న్యూస్ డెస్క్:

పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి ఆసియాకప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ జరగనుంది. అయితే ఉగ్రవాదులను తయారు చేసే పాకిస్థాన్‌తో వ్యాపార, క్రీడా సంబంధాలకు ముగింపు పలకాలనే డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. దీంతో భారత్, పాక్ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలని సోషల్ మీడియాలో కామెంట్లు వస్తున్నాయి. కాగా వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో భాగంగా ఇటీవల ఇండియా ఛాంపియన్స్ జట్టు.. పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసింది. లీగ్ దశలో ఓసారి.. సెమీఫైనల్‌లో మరోసారి ఇదే రిపీట్ చేసింది. తాను పాక్‌తో ఎట్టిపరిస్థితుల్లోనూ ఆడబోమని శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్ లాంటి మాజీ ప్లేయర్లు తేల్చిచెప్పారు. ఇక ఆసియాకప్ 2025లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను సైతం బాయ్‌కాట్ చేయాలని చాలా మంది మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు. కానీ బీసీసీఐ మాత్రం భారత ప్రభుత్వ సూచనలు పాటిస్తామని ముందు నుంచీ చెబుతోంది. ఇటీవల కేంద్రం ప్రభుత్వం ఈ విషయంపై స్పందించింది. ద్వైపాక్షిక సిరీస్‌లో ఆడేందుకు అనుమతి లేదని.. కానీ ఐసీసీ ఈవెంట్స్, ఆసియాకప్ లాంటి టోర్నీలో తటస్థ వేదికల్లో పాక్‌తో మ్యాచ్ ఆడితే ఇబ్బంది లేదని చెప్పింది. దీంతో ఆసియాకప్‌లో భారత్–పాక్ మ్యాచ్‌కు మార్గం సుగమం అయింది. మరో రెండు రోజుల్లో దుబాయ్ వేదికగా దాయాదుల పోరు జరగనుంది. ఈ నేపథ్యంలో బాయ్‌కాట్ డిమాండ్‌ల మధ్య భారత క్రికెట్ జట్టు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ స్పందించారు. ఆసియాకప్‌లో టీమిండియా.. అన్ని మ్యాచ్‌లు ఆడుతుందని స్పష్టం చేశారు. అది పాకిస్థాన్ అయినా ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు. భారత ఆటగాళ్లు



ప్రస్తుతం ఈ మ్యాచ్‌పైనే ఫోకస్ పెట్టారని వ్యాఖ్యానించారు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఇప్పుడే కాదని.. ఎప్పుడైనా ఉత్కంఠ ఉంటుందని సితాన్షు కొటక్ చెప్పారు. ఈ ప్రకటనతో దాయాదుల మ్యాచ్ కచ్చితంగా జరుగుతుందని టీమిండియా స్పష్టం చేసినట్లయింది. ఆసియాకప్‌లో తమ తొలి మ్యాచ్‌లో భారత్.. యూఏఈని చిత్తు చేసింది. రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. ఆదివారం రాత్రి 8 గంటలకు దుబాయ్ వేదికగా టీమిండియా, పాకిస్థాన్ తలపడనున్నాయి.

# సూర్య సినిమాకు రిలీజ్ కష్టాలు

వేద న్యూస్ డెస్క్:

వరస డిజాస్టర్లతో సతమతమవుతున్న సూర్యకు కంగువ, రెట్రో ఇచ్చిన షాకులు మామూలువి కాదు. కమర్షియల్ గా ప్రూవ్ చేసుకున్న ఇద్దరు పెద్ద డైరెక్టర్లతో చేతులు కలిపితే వాళ్లేమో జీవితంలో మర్చిపోలేని ఫ్లాపులు కానుకగా ఇచ్చారు. దెబ్బకు సూర్య మార్కెట్ రిస్కుతో పడిందనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆర్జె బాలాజీ దర్శకత్వంలో తను నటించిన కొత్త సినిమా కరుప్పు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఫాంటసీ టచ్ ఉన్న మాస్ సబ్జెక్టుగా అభిమానుల్లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ డేట్ విషయంలో టీమ్ ఇప్పటిదాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచిత్రం. తొలుత 2026 సంక్రాంతి అనుకున్నారు. కానీ జనవరి 9 జన



నాయగన్, జనవరి 14 పరాశక్తి వస్తున్నాయి. వీటి మీదున్న హైప్ తో పోలిస్తే కరుప్పు దరిదాపుల్లో కూడా లేదు. పైగా తెలుగు వెర్షన్ కు పోటీగా రాజా సాబ్, మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, రవితేజ 76 అఫీషియల్ గా రేస్ లో ఉన్నాయి. వీటితో పోటీ పడితే కరుప్పు కారు కింద అప్పడంలా నలిగిపోవడం ఖాయం. అందుకే అంత రిస్క్ ఎందుకులే అని భావించి ఏప్రిల్ 14 వైపు చూస్తున్నారని చెన్నై టాక్. అంటే ఇప్పటి నుంచి ఆరు నెలల పైనే సమయం ఉంటుంది. ఇంకో ట్విస్ట్ ఏంటంటే కోరుకున్న రేట్ కి కరుప్పు ఓటిటి డీల్ జరగలేదట. ఇంకో వైపు మన టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య చేస్తున్న సినిమా శరవేగంగా పరుగులు పెడుతోంది. నిజానికి దీన్ని సమ్మర్ లో రిలీజ్ చేయాలని సితార సంస్థ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కరుప్పు కనక ఏప్రిల్ కోరుకుంటే అప్పుడు వెంకీ మూవీని దసరా లేదా దీపావళికి వాయిదా వేయాల్సి ఉంటుంది.

# అమరన్ హీరోది పెద్ద సాహసమే

వేద న్యూస్ డెస్క్:



తెలుగులో అంతకు ముందు ఏమో కానీ అమరన్ రూపంలో సాలిడ్ బ్లాక్ బస్టర్ పడ్డాక శివ కార్తికేయన్ కు ఇక్కడ కూడా మార్కెట్ ఏర్పడింది. అందుకే పెద్దగా హైప్ లేకపోయినా మదరాసిని మంచి రేట్లకే అమ్మారు. సినిమా ఫ్లాప్ కావడం వేరే విషయం. ఏడాది గ్యాప్ తీసుకుని మూవీ చేస్తే ఇలాంటి ఫలితం దక్కడం పట్ల ఫ్యాన్స్ అసంతృప్తితో ఉన్నారు. ఇతని కొత్త చిత్రం పరాశక్తి జనవరి 14 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఈ మేరకు నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటన ఇచ్చింది. అయితే కోలీవుడ్ లో ఈ అనౌన్స్ మెంట్ గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఎందుకంటే పండగ బరిలో విజయ్ జన నాయగన్ ఉంది కాబట్టి. పొలిటికల్ ఎంట్రీకి ముందు విజయ్ చివరి సినిమాగా ప్రచారంలో ఉన్న జన నాయగన్ మీద విపరీతమైన అంచనాలు నెలకొన్నాయి. అందుకే తనతో క్లాష్ వద్దు లెమ్మని సూర్య, విక్రమ్ లాంటి హీరోలు పోటీకి దిగే రిస్క్ చేయడం లేదు. కానీ శివ కార్తికేయన్ మాత్రం సై అంటూ సవాల్ విసరడం తమిళ సీమలో హాట్ టాపిక్ అయ్యింది. అధికార పార్టీ మీద విమర్శలు చేస్తున్న విజయ్ కు పోటీగా మరో సినిమా వస్తోందంటే ఉదయనిధి స్టాలిన్ చేతిలో ఉన్న రెడ్ జాయింట్ డిస్ట్రిబ్యూషన్ మద్దతు ఆటోమేటిక్ గా పరాశక్తికి వస్తుంది. దీంతో థియేటర్ల విషయంలో టెన్షన్ పడనక్కర్లేదని ట్రేడ్ పండితుల అంచనా. ముఖ్యమైన విషయం మరొకటి ఉంది. పరాశక్తికి తెలుగులోనూ డిమాండ్ ఉంటుంది. ఎందుకంటే హీరోయిన్ శ్రీలీల, సుధా కొంగర దర్శకత్వం, పీరియాడిక్ సెటప్ లాంటి ఆకర్షణలు చాలా ఉన్నాయి. కానీ ఇక్కడ చిరంజీవి, ప్రభాస్, రవితేజ, నవీన్ పోలిశెట్టి, శర్వానంద్ లు పండగ బరిలో నువ్వా నేనాని తలపడబోతున్నారు.

# మంచు విష్ణు ఎమోషనల్ ట్వీట్

వేద న్యూస్ డెస్క్:

టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా నటించిన లేటెస్ట్ మూవీ 'మిరాయ్'. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రంలో మంచు మనోజ్ , శ్రియా శరణ్ కీలక పాత్రలో కనిపించారు. ఈ సినిమాలో తేజ సజ్జా సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది. 'మిరాయ్' మూవీ పాన్ ఇండియా రేంజ్‌లో సెప్టెంబర్ 12న థియేటర్స్‌లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. అయితే ఇందులో మంచు మనోజ్ మహావీర్ లామా పాత్రలో నటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈక్రమంలో.. తాజాగా, మనోజ్ తన తల్లితో సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా తెలుపుతూ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "మిరాయ్ విజయం మా అమ్మ అందరికంటే ఎక్కువ గర్వంగా ఫీల్ అయింది. దీన్ని సాధ్యం చేసినందుకు మీ అందరికీ ధన్యవాదాలు. నా చుట్టూ ఉన్న నా ప్రియమైన వారితో ఇలా సంతోషాన్ని పంచుకోవడం మరింత చిరస్మరణీయంగా ఉండిపోతుంది. ప్రతి సినిమా ప్రేమికుడికి మీరు చూపించే అపారమైన ప్రేమకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని రాసుకొచ్చాడు. అలాగే తల్లి ఆశీర్వాదం తీసుకున్న వీడియోను షేర్ చేశాడు. కాగా.. గత కొద్ది కాలంగా మంచు ఫ్యామిలీలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందుకే మనోజ్ అందరికీ దూరంగా తన భార్య పిల్లలతో ఉంటున్నాడు. చాలా రోజుల తర్వాత తన తల్లి 'మిరాయ్' విజయం తర్వాత కలిసింది.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073